

శ్రీ వేమకోటి సీతారామశాస్త్రి

తరమల కారోజు చాలా ఆనందంగా వుంది. ఎప్పుడూతిన్నగా, రెండోపారిగాని పెట్టుకోలేని ఆ తిరుకం మొదటిసారే చక్కగాఅమరింది. ఆ సాయంకాలం ఆమె ప్రాణయంలో కోటి వన్నాలు స్పందిస్తున్న సమయం. రేపటి రోజు పూరా ముసుకారం. ఆశలో, అల్లుకున్న గూడులో ఆమె జీవితం నర్తించిన ధ్యేయం. అద్దంలో ఎదురుగా కన్పిస్తున్నాయి. ఆయన కానన్నారేమో నని రోజి గుమ్మం వరకూ వెళ్ళింది. యింకా రాలేదు.

"ఏ ఎప్పుడూ యీయన యింతే అనుకుంది మనస్సులో. రోడ్డుమీదబస్సులు హడావిడిగా తిరుగుతున్నాయి. స్కైక్లిన్, సైకిలు రిక్షా అనుతప్పించుకుంటూ, యిదికానిదిగని వూరిమధ్య, తలుపుల దగ్గరకు వేసి, విలువు అద్దం దగ్గరకు వచ్చింది. అద్దం దగ్గరఆయన ఫొటో పోటోకు కొంచెం దూరంలో లేత అరటాకులో మల్లెదండ, నవ్వులూ, పరిమళాలు వెదజల్లుతూ, స్వాగతం చెబుతోంది.

మల్లె దండ చేతుల్లోకి తీసుకుని పూషరుగా కూనిరాగం తీసుకుంటూ వంటింట్లోకి వెళ్ళింది. కొత్తగా కొన్న బిస్కట్ల డబ్బాలో బియ్యం తీసి, కొత్తగా కొన్న స్టెయిన్ వెస్ స్టీలు గిన్నెలో పోసింది. బియ్యం కడిగింది. 'వంటింటి నిండా అన్నీ కొత్త వను పులే కొత్త సంసారానికి అనుకుని చిన్నగా నవ్వుకుంది.

కిర్సనాయిల్ స్టౌ వెలిగించింది. ఎర్రగా లేచిన మంట కమేపీ నీలం రంగు సంతరించుకుని, వెమ్మదిగా మండుతోంది. మండుతున్న స్టౌమీద అన్నం గిన్నె పెట్టింది. అప్పటి వరకూ పీటమీద వదిలేసిన మల్లె దండలను చేతుల్లోకి తీసుకుని, ముఖం దగ్గరకు తీసుకుని వాసన చూసింది. ముగ్ధల దగ్గర మల్లెలు ఆమెకు చక్కిలిగింతలు పెట్టాయి, ఒళ్ళు పులకరించి కమలను ఏవో మధురస్మృతులమధ్యకు తీసుకు వెళ్ళి పోయాయి.

అన్నం ఉడుకు పట్టిన వాసనమొదలయింది. తొలకరి వానజల్లు, అన్నం ఉడుకు వాసన, రెండూ కమలకు ఎంతో ఇష్టం.

అన్నం ఉడికితే మరికూర జ్ఞాపకం వచ్చింది. కమలకు. బంగాళా దుంపలు, ఉల్లిపాయలు, చాకు దగ్గరకు తెచ్చుకుంది. చాకుతో దుంపలు కోయటంఅంతాటు లేదు తనకు. యింటి దగ్గరయితే కత్తిపీట వుండేది. తొలి పొరిగా అమ్మ దుంపలు తరగటం చెప్పింది. ఆ రోజు, సమంగా తరగలేక చెయ్యి కూడా కోసుకుంది తను. యింటిమీదకు స్మృతులు దాడి చేశాయి కమలను. బలవంతంగా తెంపేసుకుంది, కూర విషయం ఆలోచిస్తూ. తరిగిన బంగాళాదుంపలు స్టైయిన్‌లెస్‌స్టీల్‌గిన్నెలో నీళ్ళమీద చక్కాల తేలుతున్నాయి. అప్పటికిగానీ జ్ఞాపకం రాలేదు కమలకు. కొత్త సంసారానికి కావాల్సినవరంజామాలోమూకుడు కొనలేదని మరి కూర చెయ్యటం ఎలా? పెరిట్లో సిబ్బగోడ వద్దకు వెళ్ళింది. ఇంటిగలానిడ అవులకు గడ్డి వేస్తోంది.

"పిన్నిగారూ, పిన్నిగారు పిన్నిగారనబడే ఆనిడ సినీమాల్లో వేసే గోడల్లాంటి పిట్ట గోడ వద్దకు వచ్చింది. ఆమె చేతికి ఇంకా ఎండుగడ్డి వరకలు అంటుకునే వున్నాయి.

"మీ బూర్లెమూకుడు ఒకసారి యిద్దురూ. కాస్త కూర వేపుకుని ఇచ్చేస్తాను అడిగింది కమల.

"అయ్యో నాతల్లి, ఒకసారు గంట కితం అడిగితే యిచ్చి వుండెదాన్ని కదమ్మా. ఆయన కిష్టమని యిప్పుడే కంద దుంపలు వేపేశాను అంది పిన్నిగారు.

"సర్లెండి పిన్నిగారూ, ఏదో గిన్నెలోనైనా వేపేస్తాను అంది వెనక్కి వెళ్ళిపోతూ.

"చూడమ్మా, నీపేరేమిటన్నావ్?

"కమలండి. మళ్ళా గోడవద్దకు వచ్చింది కమల.

"అయితే రేపా మీ పెళ్ళి రిజిష్టారాఫీసులో ?

"అవునండి. కమల సిగ్గుతో తలవంచుకుంది.

"అబ్బాయి చెప్పాడనుకో. అది సరేగానీ ఏం నగలు పెడుతున్నాడమ్మా. మీ అమ్మా నాన్నా వస్తారా? తన మనిషంలో వున్న అక్షయ తూతిరాల నన్నిటినీ, కమల మీదకు విసరి వేస్తూన్నాది పారిగింటి పిన్నిగారు.

"నగలేం చేయించలేదండి. ఈ మా పెళ్ళి మాయింట్లోఎవ్వరికీయిష్టంలేదండి. యింకా నగలంటూరా. నాకు వాటిమీద అట్టే మోజు లేదండి అంది చిన్న బుచ్చుకుంటూ కమల.

"అవున్లే ఎలా యిష్టముంటుంది, మీ యిద్దరికీ జాతులు వేరు కదా. సరే నగల కేంలే అబ్బాయి కన్నవారు కృష్ణా జిల్లాలో పెద్ద భూకామందులుకదా, అందులోనూ ఒక్కడే కొడుకు . . . . యింకా ఏమో అంటోంది రాధిక, వంటింట్లో ఉడుకుతున్న అన్నం మాడు కొడ్తోంది. కమల పిన్నిగార్ని మధ్యలోనే విడిచిపెట్టి అన్నం దించడానికి వంటింటికి వెళ్ళిపోయింది. పరధ్యానంగానే అన్నం దించింది.

పొరుగింటి పిన్నిగారింట్లో గిన్నెల చప్పుడవుతోంది. వాళ్ళమ్మాయి కాబోలు అడుగుతోంది.

"అమ్మా, మూకుడు ఖాళీగానే వుందికదా ఎందుకే కూర వండానని చెప్పావు అంది అమాయికంగా.

"నీకేంతెలియదు లేవే పిచ్చిమొద్దూ, జాతి కాని జాతి నాళ్ళక్షి మనం గిన్నెలు యిస్తామా?

"బాపుంటదమ్మా. జాతి గిన్నెకు అంటుకుంటుందా? అంటుకుని అది మనకు కరుస్తుందా

"బాగుందమ్మా, బాగుంది. చెత్తపుస్తకాలన్నీ చదవడం నాతో వాదనకు దిగబడటం. యీ తెలివి తేటలన్నీ నానీట దువ్వడంకన్నా చక్కగా మన జాతివాడు ఆఫీసరు రాంకులో వున్నవాడు, అక్షరలక్షాధికారి, ఒక్కగానొక్క కొడుకు, ఆ అబ్బాయిని ఆకర్షించుకునేటట్లు చేసుకోలేక పోయినావు. ఆఖరికి ఆ కురవాడు కమల వల్లో పడిపోయినాడు. నువ్వన్నమాటం ఆ పిల్లతో మాట్లాడకు అని ఆక్రోశిస్తుంది పిన్నిగారు.

"మంకు వల్లోపడి పోవటం అన్న మాటకు నవ్వొస్తుంది. యింకా దేశం, మనుష్యులూ ఎక్కడలేనుకుంటి. పెళ్ళించుకోవడం ఒక బంధమన్నమాట. వనిత బంధంకాదన్న మాట. మాళ్ళా నవ్వుకుంది డాల్డా గిన్నెలోవేసి, దుంపలు వేపుతూ.

ఇంకా యీయన రాలేదు అనుకుంది కమల. మళ్ళా ఏది గుమ్మం వద్దకు వెళ్ళింది. తిరిగివచ్చింది. మంచంమీద, పరుపుమీద దుప్పటీ అస్తవ్యస్తంగా వుంది నిన్న రాత్రి నలిగిన మల్లెలు నవ్వలేని చిరునవ్వు నవ్వుతున్నాయి. దిండు గలేబుమీద 'గుడ్‌నైట్ లేనుకుటుంబ స్వాగతం చెబుతున్నాది గతరాత్రి కలు మూసుకుంది కమల ఎన్నెన్నో కలలు, సెలవీటి జలజల్లో, అలలూ, అలోచనలూ, మృదువుగా మల్లెలు పిరి కిటికీ అవతల పారేశింది. కిటికీ అవతల మీద నీలం ఆకాశం, ఆకాశంలో తెల్లని మబ్బులు, తెక్కలు చిన్న కొంగలు బారులు బారులుగా ఎగురుతూ వెళ్ళిపోతున్న దృశ్యంలో కమల, పరవశించి పోయింది.

డాల్డాలో వేగుతున్న బంగాళా దుంపలు ఎర్రబడి కన్నువి వాసన కొడుతున్నాయి. కమల వంటింట్లోకి వెళ్ళింది. కొత్త పీట మీద కూర్చుని, మోకాలు మడిచి దానిమీద తలవాల్చి ముక్కలు గతిలతో కలుపుతోంది. వల్లని తాచుపాములా బారైన జడ ప్రక్కన వంగి నేలను జీరాడుతోంది. ముడివెయ్యని జడ చివరలు నల్లని గమ్మమీద రాతల్లా కలిసిపోయాయి. వేగుతున్న ముక్కలు చురచుర మంటున్నాయి.

కమలకు జ్ఞాపకాలు అందమైన అద్దంలో ప్రతిబింబంలా ముందు కన్పిస్తున్నాయి. అసలు శేఖరంతో కమలకు వింతగా పరిచయం ఏర్పడింది.

"సమాన హక్కులంటారు, వ్యాసాలు రాస్తారు, మాతో పని చేస్తూ జీతాలు తీసుకుంటారు మాతో పిక్నిక్‌కు రావటంలో జంకటం ఎందుకు అన్న సెక్షన్‌హెడ్ సవాల్‌కు తనూ, మిగతా నలుగురు ఉద్యోగం చేస్తున్న స్నేహితురాండ్రతో పిక్నిక్‌కు వెళ్ళింది. కొత్తగా కడుతున్న నాగావళి నదిమీద బ్రిడ్జి యింకా పూర్తి కాలేదు. అక్కడ తోట. ఉదయంనుండి పిక్నిక్ కోలాహలంగా వుంది. ఉద్యోగులు, ఆహ్వానితులు, అనుచరులు, అనూయాయులు, అందరూ కలసి రువ్వట్లు పరచి పదమూడు ముక్కలు, మూడు ముక్కలలో మునిగిపోయారు. మిగతా స్నేహితురాళ్ళు కూడా మగాళ్ళతో సమానంగా పేకాడేస్తున్నారు. పేకాటరాని కమలకేం తోచడంలేదు. పూసు పోతుందని తెచ్చుకున్న, 'చరిత హీనుల్ని తీసుకుని దూరంగా మామిడి చెట్టుకు చేరబడి చదువుకోవడం ప్రారంభించింది.

అయితే నది నిముషాలు తరువాత ఆమె ఏకాగ్రతకు భంగంకలిగింది.

"సారీ, నాతాగ మీకూ పేకాడటం రాదన్నమాట అంటూ బరంపురం సిల్కుచొక్కాలో, ఖద్దరు పైజమాతో ఒక యువకుడు కమలకు కొంత దూరంలో కూర్చుంటూ అడిగాడు. కమల ముందు కొంచెం తొట్టుపడింది. ఆరడుగుల పొడవు, ఉంగరాల జుత్తు, బంగారం తేజ, ఏప్రిల్‌నండు రంగు కలిగిన శరీరం, యుసోః కథలో రాజకుమారుడిలా వున్నాడు. అతనెవరో తెలుసు కోవాలని కమల కుతూహలను తత్తర పడింది. అతని చేతిలో పెన్నిన్ రాలిను పుస్తకాలు వున్నాయి. అతనే వెమ్మదిగా మాటలు కలిపాడు. మాటలసందర్భంలో అతనో సబిన స్పెక్టరు ఆటయినని కమలా వాళ్ళ బాస్ స్నేహితుణ్ణని చెప్పాడు. తర్వాత శరత్ గురించి, టాగూర్ గురించి, శ్రీశ్రీ గురించి, ఆధునిక కవిత్వం గురించి మాట్లాడాడు కమల ముగ్ధురాలైంది. అతని మాటలలో హ్యూమర్‌కు-ఆకర్షితురాలైంది.

స్త్రీలు, స్వాతంత్ర్యం, -అట్టడుగున పడి నలిగి పోతున్న పతితుల జీవన సంఘర్షణ వాటన్నిటినీ అతను సానుభూతితో సమీక్షించాడు. అలా ప్రారంభమయ్యింది. వారిద్దరి స్నేహం. ప్రతి ఆదివారం నాగావళి యిసుక తిన్నెల్లో కూర్చుని మాట్లాడినంతసేపు మాట్లాడుకుని, యింక మాటలు లేక ప్రాయాలూహ్యదియంలోమూగవోయినుకలో పిచ్చిగీతలు గీసుకుంటూ వుండిపోయేవారు.

వర్షమానంలోకి వచ్చింది కమల. తలుపు చప్పుడయ్యింది. తమ్ముడు సంచితో ఏదో అస్తవ్యస్తంగా వూగుతోంది. లోపం మరణ పట్టుకుని, ఆయాసంతో రొప్పుతూ వచ్చాడు. కమలకు ఆశ్చర్యం వేసింది. ఏం జరిగిందోనని భయంవేసింది.

"ఏమిటా యాలు వచ్చావు. అంతాకులాసా యేనా అని అడిగింది.

తమ్ముడు తలూపాడు. సంచిలోంచి ఏదో పొట్లాంటిది పీటమీద వుంచాడు.

"అక్కా యీ రోజు అమ్మ నిను చుట్టలు చేసింది నీకిష్టంకదా అని ఎవ్వరూ చూడకుండా పొట్లాం కట్టి యిచ్చింది అన్నాడు.

కమల కళ్ళల్లో నీరు తిరిగింది. కష్టాల రథ చక్రాల మధ్య నలిగిపోతున్న కుటుంబం ఒక్క సారి ఆమె కనుల ముందు అస్పష్టంగా కన్పించింది. ఎలిమెంటరీటీచరుగా రిటైరయి పోయి., కోమటి కొట్లో తనజీతానికి పేత్తీళ్ళకు వన్నీళ్ళుగా తోడుంటామని కష్టపడుతున్న తండ్రి తన తరవాత గుండెమీద కుంచటుల్లా పెళ్ళీడు కొచ్చిన యిద్దరి చెల్లెళ్ళ చదువులు, తరవాత యే విధమైన ముద్దు ముచ్చట్లకు నోచుకోని తమ్ముడు, కూలిపోవడానికి సిద్ధంగా వున్న జావాబెత్తడుపురికొంచ యివన్నీ కమల కళ్ళముందు సినిమాల్లో బొమ్మల్లా కన్పించాయి. కమలకు యింటోవాళ్ళు తన గురించి ఏమనుకుంటున్నారో వినాలన్న కుతూహలం పెరిగింది. ఆడగాలనుకుంది. మళ్ళా తటపటాయించింది.

"తమ్ముడూ యింట్లో నా గురించి ఏ మనుకుంటున్నారా అని అడిగింది.

"అమ్మ నువ్వు వెళ్ళిపోయిన క్షణందగ్గర నుంచి ఏడ్వని క్షణంలేదు. నాన్న సంగతి సరే సరి. వీధిలో అందరూ మేమేదో తప్పు చేసినట్లు గుచ్చిగుచ్చి చూస్తున్నారక్కా అన్నాడు. దీనంగా. ఈ పరిణామం కమలకు తెలుసు. చటుక కొంగులో కళ్ళు తుడుచుకుంది.

"అక్కా! బావగారేరే అనడిగాడు రహస్యంగా మాట్లాడు తున్నట్లు.

'బావగారు ఎంత చక్కని బాంధవ్యం ఏసి హృదయంలో అనుకుంది కమల.

"ఇంకా రాలేదురా స్పేషనులో వున్నారేమో ఉంది.

'ఆయనెలా వుంటారో చూడనేలేదక్కా అన్నాడు. కమల నిలువుటద్దం దగ్గరకు తీసుకుళ్ళి పోటో చూపించింది.

"ఛీ యీయనేనా! వాకు తెనలుసునక్కా. మోటార్‌సైకిల్‌మీదనుమ్మంటూ రోడ్డుమీద తిరుగుతుంటారు. మొన్న మేం ప్రస్టయిక్ చేసేటప్పుడు మా స్కూల్‌కి గూడా వచ్చారు. సినిమా హీరోలా చాలా బాగుంటారు. ఆయన మోటార్ సైకిల్ చాలా బాగుంటుందక్కా అన్నాడు. భర్తను గురించిన ప్రశంస కమలకు సంతోషం కలిగింది. ఆత్మారుతిసి బినరిట్ల పేకట్టు తమ్ముడి చేతిలో పెట్టింది.

"అప్పుడప్పుడూ కనిపిస్తుండు తమ్ముడూ. అమ్మకు నన్ను క్షమించమను. నాన్న గారి ఆరోగ్యం జాగ్రత్త చెప్పల్ని చదువుకోమని చెప్పు అని వెళ్ళానన్న తమ్ముడితో చెప్పింది కమల.

తమ్ముడు గుమ్మం దిగుతున్నపుడే మున్సిపాలిటీ స్పెరన్ రాక్షసిలా రంకెసేసింది. ఏమీ తోచక వంటిల్లు సర్దింది. పాలు సురగ కాచి ఫ్లాస్క్‌లోపోసింది. తల చేదిరిపోయిందేమోనని మళ్ళీ సర్దుకుంది. ఏ చిన్నచప్పుడయిన ఆయన వస్తున్నారేమోనని ఒళ్ళంతా కళ్ళు చేసుకుని చూసేది.

ఏదో అర్జంటు కేసు తగిలింది కాబోలనుకుని మనస్సును సమాధాన పరచుకుని బుక్‌షెల్ఫ్‌లోవున్న 'ముప్పాళ రంగనాయకమ్మగారి 'పేకమేడలు పుస్తకం తీసుకుని మంచం మీద పడుకుని చదువుకోవటం ప్రారంభించింది. పది పేజీలు చదివేటప్పటికి వీధిలో సందడి విన్పించింది. మొదటి ఆట సినిమా విడిచి పెట్టిన ప్రేక్షకులు సినిమాల్లో విషయాలు చర్చించుకుంటూ హడావుడిగా వెళ్ళిపోతున్నారు. యు. సోమ్ ఫైడ్ మీద నుండి లేచింది కమల. యింకా రాలేదు శేఖరం 'ఏం పోలీసుద్యోగాలో బాబూ అనుకుంది. నిట్టూర్చింది. అంత ఆసక్తి వుంది. ఉద్యోగం చెయ్యక పోతేనేం. అసలు అతను ఉద్యోగం చేయకపోతే తను దగ్గరయ్యేదా. యీ బంధమే కలిసేదా! తన బాపనికే చిరునవ్వు వచ్చింది. మళ్ళీ అలా వేపుస్తకం చదవటం ప్రారంభించింది.

అదే సమయంలో చిన్నపాకెం రహదారి బంగళాలో చౌదరిగారు సోఫామీద కూర్చున్నారు. ఆయన భార్య రత్నమ్మగారు ఎదురు సోఫాలో కూర్చున్నారు. శేఖరం సోఫాచివర్నిలుచున్నాడు నేరస్తుడిలా. చిలక పాకెంరహదారి బంగళా ఆవరణలో నాలుగు విమానాల్లాంటి కార్లు వున్నాయి. అసలు శీకాకుళంలో ఏర్పాడోమేలేదు, కాబట్టి సరిపోయింది కాని వుంటే ఆయన ఏకంగా జెట్‌విమానంలో తన సిబ్బందిని శీకాకుళంలో దింపేవాడు. బంగళా వరండాలో సిబ్బంది మవునంగా నిలుచొని వచారు చేస్తున్నారు. చిక్కని రంగులో ఆల్సేషన్ కుక్కతో కూడిన డోర్ కర్టెన్ గాలికి అటూ యిటూ

రూపవాణి

'బంగారు మనసులు' లో జమున

'బంగారు మనసులు'

భార్య భర్తనిపోయింతరువాత వికలమైన మనసుతో రాజేంద్ర లోగుట్టు చూడడమే మానేశాడు. అయితే ఒక పూర్ణ గర్భిణి ఆవదలో వుంటే శోభ బ్రతికాలి. డాక్టర్ని ఆపరేషన్‌కి పంపింది.

ఆపరేషన్ విజయవంతం అయి, తల్లీపిల్లా, సురక్షితంగా వున్నారని తెలియగానే శోభ ఆనందంతో కలవించే హృదయం వీణ తంత్రుల్లా కలవించింది. పూజామందిరంలో భగవంతుని ముందు జేరి.....

"నానూట నీవు నన్నించావు
మనసారా నన్ను కరుణించావు
కుమిలే మనసును పోదార్చావు
మళ్ళీ మనిషిగా చేశావు ....
వీకటి వెనుక వెలుగును దాచి
వేదన వెనుక వేడుక దాచి
బ్రతుకు బాటలే మార్చావు
బంగారు మనసులు కాపాడేవు.
పరుల సుఖాలూ కోరేవారూ
మంచి మనుగడ పెంచేవారూ
వీరూపాలై వెలిశారూ —
దివికి, భువికి, అందించారూ.....
ఆడించేరి, పాడించేరి — అంతానీవేనురా

చిత్రము నీలీలరా .. దేవా చిత్రము నీలీలరా అంటూ వీణతంత్రువులతో ప్రేక్షకహృదయాలను స్పందింపజేసే విధంగా పాడుతూ, తులే లీలామానుష విగ్రహుడైన ఆ పరంధాముడే కరుణించి తన కరుణామయ అభయహస్తంతో ఆశీర్వదించినట్లు అయింది. శ్రీ పల్లీ వినాలనిపించే లూపాట కె. యస్. రెడ్డి దర్శకత్వంలో కె. యస్. ఆర్. పిక్చర్స్ 'బంగారు మనసులు' లోనిది.

ఆద్యంతాలు రసవత్తరంగా నిర్మింపబడుతున్న యీచిత్రంలో, జమున, సత్యనారాయణ రాజసులోచన, చంద్రమోహన్, శకుంతల, లీలారాణి, చాయాదేవి, మీనాకుమారి, జూ. శ్రీరంజని, మాగోపీ, అల్లు రామలింగయ్య, కోటీగారి, మొదలైనవారు ప్రధాన భూమికలు నిర్వహిస్తున్న యీచిత్రానికి కథ—మాటలు కృష్ణమోహన్, సంగీతం: సత్యం, కెమేరా, కన్నప్ప, ఆర్ట్: బి. యన్. కృష్ణ, ఎడిటింగ్ సందస్వామి, అసోసియేట్ డైరెక్టర్: కె. యన్. ప్రసాద్, దర్శకత్వం: కె. యస్. రెడ్డి,

ఆంధ్ర శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్స్, సీడెడ్: జయలక్ష్మీపిక్చర్స్, నైజాం: ఉషాఫిలిమ్స్ ద్వారా విడుదల చేయబడుతున్నది.

'శారద'

అంతవరకూ అందరిమధ్యా వసిస్తిల్లలా కేరింతలు కొడుతూ నవ్వులూరిస్తున్న శారద భయంకరమైన నిజాన్ని విని నిశ్చేష్టులా స్థంభించి పోయింది. ఎందరు పిలుస్తున్నా వినిపించుకోకుండా గదిలోకి వెళ్ళిపోయింది. శారద ఏ అనాయిత్యం తలపెడుతుందో అని భయపడుతూ ఆరాటంగా వున్న అమె అన్న కేశవులు తలుపులు తెరుచుకు వచ్చిన శారదని చూసి అదిరిపడ ఆవురు పివ్వాడు.

అన్నయ్యా నిన్నిక చూడలేక, ఒక భయంకరమైన నిజంలో పోరాడుతున్నప్పుడే ఇంత ఏడుపు రేగి ఇప్పుడెందుకన్నయ్యా ఏడుస్తున్నావ్ '' అంది శారద నిట్టూర్పుతో.

రెళ్లెమ్మా—రెళ్లెమ్మా'' అనటం తప్ప మరేం చెప్పలేక పోయాడు కేశవులు.

ఉరుకో అన్నయ్యా— ఇప్పుడే యింత ఏడిస్తే...నేను చచ్చిపోయింతరువాత నీకు కన్నీళ్లు కూడా మిగలవ్''అంది శారద బధ్గా. అమ్మా అంతమాట అనకమ్మా నిజం ఎప్పుడూ నా కళ్లు ఎదుట వుంచుకోవాలని, యీ భయంకర సత్యాన్ని నా గుండెల్లో దాచుకున్నాను—ఎప్పుడు నా గుండె పగిలిగొట్టి నాలక్షణ్ని నాకు దూరం చెయ్యకమ్మా అంటూ బోరున ఏడ్చాడు కేశవులు.

తోడ బుట్టిన శారద నుంచి అన్న కేశవులు దాచిన ఆ భయంకర సత్యం ఏది? ఏమా.....అన్న పూర్ణా సినీ ఎంటర్ ప్రైజెస్‌వారి ''శారద'' చూడాలూ మరి.... సంభాషణలు: బాల్ముంత కోటంరాజు, కెమెరా: జి. కె. రామి, కళ: కుదరవల్లి నాగేశ్వరరావు, కూర్పు: అంకిరెడ్డి, సంగీతం: చక్రవర్తి, దర్శకత్వం: కె. విశ్వనాథ్, నిర్మాత: సి. రాఘవరావు. విడుదల: ఆంధ్ర-జ్యోతి,

'శారద'లో రాజబాబు

ఒకనారి వంద తుపాకులు సాంకేతిక బృందంతో గోష్ఠి

విజయవాడ, ఏప్రిల్ 16 : చరిత్ర ఫిల్మ్స్ ఒకనారి—వంద తుపాకులు' చిత్రం విడుదల సందర్భంగా ఆ చిత్ర నిర్మాత శ్రీ వై. వి. రావు దర్శకుడు శ్రీ జి. వి. యస్. కుటుంబరావు, ఛాయాగ్రాహకుడు శ్రీ దెబ్బరాజు విజయవాడ పత్రికరులు వారి గౌరవార్థం చిత్రం పంపిణీదారులు పూర్ణా పిక్చర్స్‌వారు 14 వ తేది సాయంత్రం హోటల్ నోవా రమలో తేనీటి విందు ఏర్పాటు చేశారు. పూర్ణ పిక్చర్స్ తరపున శ్రీ హనుమంతరావు ముఖ్య అతిథులకు పూలమాలలు వేశారు.

కుటుంబ గాథలుగల సాంఘిక చిత్రాలతో విసుగెత్తిపోయిన ఆంధ్ర ప్రేక్షకులకు ఒక వెరైటీ నిచ్చే నిమిత్తం ఒకనారి—వంద తుపాకులు' ప్రభోదాత్మక చిత్రాన్ని తాను నిర్మించినట్టు నిర్మాత శ్రీ వై. వి. రావు తెలిపారు. ఇది తెలుగులో నిర్మించిన తొలి పాస్టిక్ స్కోపు, వర్ణ చిత్రమనీ స్కోపు చిత్ర నిర్మాణానికి రు. 75,000 అదనపు వ్యయమయినదని ఆయన తెలిపారు.

దేశ స్వాతంత్ర్యకాంక్ష రణ రుద్రమదేవి జాన్సీ లక్ష్మీబాయి వలె తన ప్రాణాలర్పించిన వీరవనితగాథ ఒకనారి—వందతుపాకులు చిత్రంలోని ప్రధాన కథాంశమని శ్రీ రావు చెప్పారు. శ్రీయుతులు తుర్లపాటి కుటుంబరావు, రెంటాల గోపాలకృష్ణ, విరాజీ ప్రభృతులు చిత్రంలోని విశేషాలను గూర్చి మాట్లాడుతూ చిత్రంలో స్కోపు, కలర్, ఫోటోగ్రఫీ అద్భుతంగా వున్నవనీ, హీరో లేకుండా, పెద్ద తారగణం లేకుండా అప్పి తరగతుల వారిని ఆకర్షించే చిత్రాన్ని నిర్మించినందుకు శ్రీ రావును అభినందించాలు. తొలుత శ్రీ కె. వెంకటేశ్వర్లు (సవరంగ్ పబ్లిసిటీస్) స్వాగతం పలికారు. శ్రీ జి. కె. సంగరాజు (పూర్ణా పిక్చర్స్ భాగస్వామి) ముఖ్య అతిథులను పరిచయం చేశారు.

'ఏక్ థీ లీలా' లో తనూజ పాంపీ, మల్లిక

శ్రీధర్ ప్రొడక్షన్స్

ఉన్నతమైన చిత్రాలు నిర్మించాలి... అని యీనాడు ప్రతివారు మెచ్చి ఆనందించాలి అనిపించే యీ సంస్థ సారథుల ఆశయం.

ఆ దిక్కతోనే నిర్మించిన చిత్రం జీవితం'' జనంతో జీవించడానికి సిద్ధమవుతోంది.

సరళ స్వభావుడు, అందున గిరిబాబుకి మా తదుపరి చిత్రానికీ, ఎప్పుడూ నిర్మించే చిత్రాలకు దర్శకత్వ బాధ్యతలు అప్పగిస్తున్నానంటూ, ప్రఖ్యాత పంపిణీదారులు శివరామకృష్ణయ్యగారి ఆశీస్సులతో అతిత్వరలో తదుపరి చిత్రం ''చందన'' తొలిపాదకువసుంధంటూ ప్రసన్న వదనంతో సూర్యచంద్రరావు వివరించారు. అక్కినేని ఫిలింస్...

సీతా — బార్‌గీతా తెలుగులో గంగ — మంగ

హిందీ హిట్ సీతా—ఆర్‌కగీతా ఆధారంగా వారాని అభినేత టి. నాగిరెడ్డి తెలుగులో నిర్మిస్తున్న చిత్రానికి 'గంగ—మంగ' అని పేరు పెట్టారు.

ఈచిత్రానికి సంబంధించిన రెండుపాటలు మార్చి 14, 15 తేదీలలో విజయా గార్డెన్స్‌లో రికార్డు చేశారు. దాశరథి రచిన ఈ పాటలు బాలబ్రహ్మణం, సుశీలా పాడగా రమేష్‌నాయుడు సంగీతం సమకూర్చారు.

ప్రధాన పాత్రలను కృష్ణ, శోభన్‌బాబు, వాణిశ్రీ, పద్మిని నటిస్తున్నారు. తక్కిన పాత్రలలో జి. వరలక్ష్మి, సూర్యకాంతం, రేలంగి మనవరాలు విజయ నూతనపరుడు ప్రదీప్ నటిస్తున్నారు. నెగ్టివ్ అర్జిస్తూగా కృష్ణకుమారి నటిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: సి. చిన్నపరెడ్డి మాటలు: మోదుకూరి జాన్సన్.

ఛాయ సుభదేవ్, కళ: నూరన్న, సంగీతం: అశ్వత్థామ ఎడిటింగ్: అంకిరెడ్డి, నిర్మాత: బి. ఎస్. రెడ్డి, అసోసియేట్ దర్శకుడు మోహన్‌గాంధి.

పూర్ణా పిక్చర్స్‌ద్వారా విడుదల కానున్నది.

"పద్మవ్యూహం" 10 రీళ్లు పూర్తి

పుష్పాంజలి ప్రొడక్షన్స్ వారు నిర్మిస్తున్న "పద్మవ్యూహం" (సాంఘిక చిత్రం) 10 రీళ్ళు నిర్మాణం పూర్తయింది 'నూనావుకు—దూదవుకు' చిత్రనిర్మాతగా ప్రజల మన్ననలు పొందిన పి. చిన్నపరెడ్డి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

యీచిత్రంలో చంద్రకళ మూడు విభిన్న పాత్రలను పోషిస్తూ తెలుగు చిత్ర పరిశ్రమలో అపూర్వమైన సంచలనాన్ని సృష్టించబోతోంది.

యీ చిత్రంలో చంద్రకళతోపాటు రాజసులోచన, జయసుమారి, సత్యనారాయణ, చంద్రమోహన్, రావు గోపాలరావు పరిచయ నూతనపరుడు ప్రదీప్ నటిస్తున్నారు. నెగ్టివ్ అర్జిస్తూగా కృష్ణకుమారి నటిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: సి. చిన్నపరెడ్డి మాటలు: మోదుకూరి జాన్సన్.

ఛాయ సుభదేవ్, కళ: నూరన్న, సంగీతం: అశ్వత్థామ ఎడిటింగ్: అంకిరెడ్డి, నిర్మాత: బి. ఎస్. రెడ్డి, అసోసియేట్ దర్శకుడు మోహన్‌గాంధి.

పూర్ణా పిక్చర్స్‌ద్వారా విడుదల కానున్నది.

'మేమూ మనుషులమే'

శ్రీ కల్పనాలయవారి 'మేమూ మనుషులమే' చిత్రం ఇప్పటికి దాదాపు 11 రీళ్ళు తయారైంది.

గోల్డెన్ స్టూడియోస్‌లో మార్చి 15లో పూర్తి అయిన షెడ్యూల్‌లో సత్యనారాయణ, అల్లరామలింగయ్య, జమున, కృష్ణం రాజు, జగ్గయ్య, పుష్పలత, చంద్రమోహన్ పాల్గొన్నారు.

ఈచిత్రానికి తమిళచిత్రం 'కురుతిపునల్' ఆధారం. కే. బాపయ్య దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రానికి మాటలు పినిశెట్టి, పాటలు ఆత్రేయ, సంగీతం ఎం. ఎస్. విశ్వనాథన్ ఛాయ సి. భాస్కరరావు, నృత్యాలు హీరాలాల్, నిర్మాత వసంత శ్రీనివాస్.

'బాజీగర్'లో విజయలలిత

లోఫర్

అతణ్ణిండరూ ''లోఫర్'' అన్నారు. కాని తాను పెద్ద మనిషినని అక్షరాలా రుజువు చేసి కొన్నాడు. ఎలాగె? ముంతాజ్, ధర్మేంద్ర ప్రేమ్‌నాథ్, బంద్రబాష్, కె. ఎన్. సింగ్, పద్మాఖన్నా, రూపేష్‌కుమార్. ఇన్టైర్ మూవీస్ వారలో పెండరీ ఫిలిమ్స్‌వారు ఉత్తమ్ ప్రొడక్షన్‌లో నిర్మించిన హిందీ చిత్రం 'లోఫర్'. ఆర్. పి. కుమార్ నిర్మించిన యీ చిత్రానికి దర్శకుడు ఏ. భీమ్‌సింగ్. పాటలు: ఆనంద్‌బక్షీ. సంగీతం: లక్ష్మీకాంత్‌ప్యారేలాల్. ఛాయ: జగదీష్ కణ్ణల్ ప్రసిన ఈచిత్రాన్ని ఆంధ్రలో ఎస్. ఎస్ ఫిలింస్‌వారు త్వరలో విడుదల చేస్తున్నారు.

'లోఫర్' లో ధర్మేంద్ర, ముంతాజ్

"తప్పు"

(7వ పేజీ తరువాయి)

ఆలు పరిస్థితి వారికి జాలేసింది. కమల నిస్త్రాణంగా కిటికీలోంచి చూస్తున్నది. ఎనీ రాత్రం, అందమైన సూర్యోదయం ఆమెకు ఇంతలోనే స్వాగతం చెబుతూ యిస్తుకుంది విస్మరాలి. కాని ఏది నిర్దయిష్టురాలైన ఆమె ఆ రాత్రిని, ఫునీతం చేసే సూర్యకాంతిని చూడ లేకపోయింది. ఆక్షణంలో ఆమెకు శేషశయ్య కూడా అనిపించింది. శాశ్వతమైన పడి గిన జీవితాన్ని సర్వనాశనం చెయ్యబడ్డవి వేడుకోవా అనిపించింది. ఆ భావనలోనే దిండు ఎచ్చిరుదీ. ఆ దుఃఖాన్ని ఆమె ఆపుకోలేక పోయింది..

కూతురి దుఃఖాన్ని తల్లి భరించలేక పోయింది. అనుకుంటూనే,

''మీ నాన్నగారూ చౌదరిగారు ఘర్షణ పడ్డారమ్మా. నా కూతురి భవిష్యత్తుకు నివేదన వెలకాలి (బతుకనుకున్నారా? అని దక్షిణ తీసుకు పొమ్మన్నారు. కానీ ఆయన నిశ్చయ నిర్లక్ష్యంగా, 'నా కొడుకు ఒక కుటుంబాన్ని సర్వనాశనం చేశాడన్ని ఉసురు మా కుటుంబానికి తగిలకూడదు. ఈడబ్బు మీరుంచుకున్నాసరే లేకపోతే ఎవరి కయినా ధర్మం చేయండి' అంటూ గుమ్మాలు దిగి వెళ్లి పోయారమ్మా అందితల్లి కమల శిరస్సు నిమురుతూ. నిజమే తల్లీ అన్నట్లుగా తండ్రి తలూపాడు.

''ఇప్పుడు డ్రెస్సుయిన్నారు నాన్నా ఆయన'' అంది కమల నీరసంగా.

''ఇదేమా తల్లీ తెలేదు ఎలా ఎచ్చారో అలాగే చవుకరిగారు తిరిగి వెళ్లిపోతూ మేము ఇక్కడి నుండి వెళ్లిపోతున్నాం. వీరూగాని మీ అమ్మాయిగాని నువ్వా ఎాబబ్బాయి నువి కలవకు కోవాలని (ప్రయత్నించకండి' అని తీవ్రంగా చెప్పేసి వెళ్లిపోయారమ్మా'' అన్నారు.

కమలకున్న ఒక్క ఆశ తగిలిపోయింది. ఆ క్షణంలో ఆమెకు ఆదర్శాలు కరగిపోయి స్వార్థత్వం నశించిన శేషరం, ఆశలు పెంచుకున్న తండ్రులతో, కారులో వాళ్లవూరికి వెళుతున్న దృశ్యం కన్పించింది. నిరాశతో నిట్టూర్చింది.

'అందరూ తప్పు చేశారు. కానీ శిక్ష మాత్రం నేను అనుభవించాలి'అనుకుంది నిరసంగా.

'మన దేశంలో సీతా, సావిత్రులే అమ్మాయిలావున్నారు' అనిటక రచయిత రాసిన వాక్యాలు ఆమెకు జ్ఞాపకంవచ్చాయి లక్షణంలో.

'అవును నేను శిల కాలేని అహల్యను' అనుకుంది కమల తల్లిదండ్రులతో తన యింటికి బయలుదేరుతూ.

కథ, మాటలు, స్క్రీన్‌ప్లే నజీబుల్ హుసేన్, మాటలు జగదీష్ కణ్ణల్ ప్రసిన ఈచిత్రాన్ని ఆంధ్రలో ఎస్. ఎస్ ఫిలింస్‌వారు త్వరలో విడుదల చేస్తున్నారు.

సఫత్

యోగితాబాలి, బిందు, రాకేష్‌రోషన్, ప్రేమ్‌నాథ్, ప్రేమ్‌చోప్రా, రాజేంద్రనాథ్, పర్వీన్ ముస్సుమవారితో రూపొందింటర్ ప్రయోగ సెన్సేషనల్ ఆక్షన్ కలర్‌లో నిర్మించిన క్రయిమ్, సస్పెన్స్, రొమాంటిక్, స్పెషల్ థ్రిల్లర్ 'సఫత్' త్వరలోనే ఆంధ్రలో రమా ఫిలిమ్స్‌ద్వారాను, సీడెడ్‌లో శ్రీ రమణామూవీస్ ద్వారాను విడుదల కానుంది.



'దాస్తాన్' లో బిందు, దిలీప్‌కుమార్, ప్రేమ్‌చోప్రా

లక్షలకొలది జనం మిమ్మల్ని చూస్తున్నప్పుడు మీ పళ్ళు దృఢమైనవి మరియు తెల్లటివి అనే ఆత్మ విశ్వాసం మీకు ఉండాలి

రాజేష్ ఖన్నా ఇలా అంటున్నారు:
"నాకు మెక్లీన్స్ ఫ్రెష్‌మింట్ రుచి అంటేనే ఎంతో ఇష్టం. అదే నా పళ్ళను దృఢంగాను తెల్లగాను ఉంచుతోందని నా నమ్మకం. నేను ప్రతిదినం మెక్లీన్స్ ఫ్రెష్‌మింట్‌నే వాడతాను."

క్రమ బద్ధంగా మెక్లీన్స్ ఫ్రెష్ మింట్‌తో బ్రష్ చేసుకుంటే మీ పళ్ళు దృఢంగాను, తెల్లగాను ఉంటాయి. మెక్లీన్స్ యొక్క తాజా మరియు పసందైన రుచిని మీరు వెంటనే తెలుసుకో గల్గుతారు. అదుచి, మెక్లీన్స్‌లో మీ పళ్ళను దృఢంగాను, తెల్లగాను చేయగల ఒక అద్వితీయమైన ఫార్ములా ఉన్నదని మీకు తెలుస్తుంది.

ప్రతి రోజు మెక్లీన్స్ ఫ్రెష్‌మింట్ వాడండి అప్పుడు మీకు తెలుస్తుంది రాజేష్ ఖన్నా లాగా ఎవరికీ మీ కృతజ్ఞతలను చెప్పకోవాలో.

ఉచితం!
రాజేష్ ఖన్నాయొక్క 30" x 20" పెద్ద రంగుల ఫోటో అతని "సక్సెస్ ఫార్ములా" కలిగిన మీరు మెక్లీన్స్ ఫ్రెష్‌మింట్ యొక్క ఏ ఒక్క కార్టన్‌ను ఈ క్రింది అడ్రసుకు పంపినా ఉచితంగా పొందగలరు.
లీవర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
పోస్ట్ బాక్స్ 522, న్యూ ఢిల్లీ 110-001

మెక్లీన్స్ ఫ్రెష్‌మింట్
OBM/0868 R. దృఢమైన మరియు తెల్లటి పళ్ళకోసం అధిక ప్రభావంకల టూత్‌పేస్టు

బాలవిహారం

అయస్కాంతపు 'స్ప్రింగ్'

కావలసినవి :

సుత్రపునాడా ఆధారంతో వుంచి అయస్కాంతం (వక్రస్కాంతం), ఒక రేణ్ బ్లేడు లేదా ఒక చిన్న మేకు.

చేయవలసిన పని :

రేణ్ బ్లేడును గాని లేదా చిన్న మేకును గాని అయస్కాంతపు ధ్రువాల మధ్య వుంచండి. అది ఒక ధ్రువాన్ని దాటేటట్లుగాను, మరొక దానికి దగ్గరగా వుండేటట్లుగాను పెట్టాలి. అలా పెట్టి వొదిలి వదిలేస్తే అది ఒక స్ప్రింగ్ లాగా ఊయలలూగి చివరకు వూగుతుంది.

విజ్ఞానవీధి

ఎందుచేత?

లోహపు వస్తువును ఏ అయస్కాంతపు ధ్రువానికైతే తాకిందామో ఆ ధ్రువానికి వ్యాపారంగా అది మారుతుంది. ఆ వస్తువు ఆయుగభాగం వక్రస్కాంతం క్రింది భాగం దేత ఆకర్షించబడుతుంది.

ఈ ప్రయోగంలో ఈ రకయిత ఒక చిన్న మేకును ఉపయోగించాడు.

అయస్కాంతంపై ధ్రువం ఉత్తర ధ్రువమైతే, మేకు పైభాగం దక్షిణ ధ్రువమవుతుంది. దిగువ భాగం ఉత్తర ధ్రువమవుతుంది. వక్రస్కాంతం దిగువ ధ్రువం దక్షిణ ధ్రువంగా పైభాగం దానిని ఆకర్షిస్తుంది.

—బాబ్‌బాన్

సుభాషిత రత్నావళి

వ్యాఖ్యాత
రెంటాల గోపాలకృష్ణ

మృతం డుండు భనూ సాద్యా
కాకోపి గరిడాయతే.

గరుడ పక్షి ఎంతటి సర్పాన్ని అయినాసరే చీల్చివేస్తుంది.మరి, కాకిపిన్నదే. అది చచ్చిపోయినప్పుడు నోటకరచుకుని తిన గిలుగుతుండేదాని పోయిన చంపలేదు అయినా అది చనిపోయిన ఒకక్క ధ్రువ సర్పాన్ని నోటకరచుకుని గరుడపక్షిలా కనిపిస్తుంది. అధికులకు, అల్పులకు, సమర్థులకు అసమర్థులకు వ్యత్యాసం ఇలాగే వుంటుంది. అల్పులు స్పష్టంగా గెలవలేం పొందలేకపోయినా, ఒక్కొక్కప్పుడు ఇలాంటి గొప్పవారు చేసినపనుల చేసినట్లు కనబడి గొప్పవ మర్యాదలుపొందాలనుకుంటూ ఉంటారు.

(న జమసి శిరస్యంధ:
క్షిప్తాంధుదోత్పవాశంకయా.

గ్రుడ్డివాడి తలమీద పూలదండవెట్టినా, అది పాము అను భ్రాంతితో అతను దాన్ని తీసిపారవేస్తాడు. అలాగే వ్యర్థులు, అజ్ఞానులు ఒకముంచివచినగాను, పనస్తుగాను అయినాసరే అంచించినా,తను అజ్ఞానంవల్ల దానిని పారగొట్టుకుంటారు.

ప్రకేతోరగిట నుంచుకే నివాసి:
ఏమంగుపంతో ఇంగైనపడెడిదా! అలాంటి ఏమంగునే అని త్రవేసిన్నప్పుడు ఇక సర్పాన్ని ఇతరులగల అంకుశం విషయం చెప్పినలాటిదం అనినేకం కదా!

వ్యాఖ్యాత కొందరు ఎలాగే ప్రవర్తిస్తుంటారు.ఎంతో అమూల్యమైన వాటి విషయంలో కాకస్వల్ప మైనవాటివిషయంలోనే పట్టిపట్టుకుని కొంత పడుతుంటారు.

విధిలాయాం ప్రదీప్తాయాం
నమే కింవిత్ప దమ్యతే.

జనకసుపోరాజు రాజర్షులలో అగ్రగణ్యుడు. మహాజ్ఞాని. ఎంతలో బ్రహ్మజ్ఞానులకులయిన ఆదర్శమూర్తి. ఇలాంటి మిథిలానగరరాజగు జనకుని మనుకార భాగ్యవృత్తం ఎట్టిదో ఇక్కడ చెప్పబడింది.

ఒకసారి ఎనిరో జనకునివద్దకు వచ్చిమిథిలా నగరం తగులబడిపోతున్నదని చెప్పారట.అయినా జనకుడు తొణకలేదు, బెణకలేదు. ఇలాగే నిశ్చలంగా కూర్చుని తగులబడేది మిథిలానగరం దాని, నాదేమీ తగులబడదుంటేదులే అనిబదులు చెప్పారట.

జ్ఞానికి లేనిదేదీ సమస్తం పుండరాదన డానికి ఇది తార్కాణం.